# రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలో రాణిస్తున్న సాయి దివ్య

**– ఘనంగా సన్మానించిన డాక్టర్ ఎంఏ హకీమ్**



**వాస్తవనేస్తం,పోతంగల్:** మండలకేంద్రంలోని కోడిచెర్ల అప్పర్ ప్రైమరీ స్కూల్ లో గతంలో చదివిన సాయి దివ్య కార్యక్రమంలో తాను పేదకుటుంబంలో పోశెట్టి చంద్రకళ దంపతులకు మొదటి సంతానమైన సాయి దివ్య ఇంటర్ బోధన్ లో చదివి ,ప్రభుత్వడిగ్రీ కంటేశ్వర్ ఉమెన్స్ కాలేజీలో చదువుతూ ఎన్సిసి ,స్పోర్ట్స్ లో రాణించి నిజాంబాద్ జిల్లా నుండి రాష్ట్రస్థాయికి సీఎం కప్ స్టేట్ లెవెల్ హైదరాబాద్ కబడ్డీలో, స్టేట్ లెవెల్ మీట్ బుస్సాపూర్ బాల్కొండ కబడ్డీలో, బడంగ్పేట్ కబడ్డీలో , తమిళనాడులోని అమిత్ ,అలగప్ప యూనివర్సిటీ కబడ్డీ సౌత్ జోన్ లో పార్టిసిపేట్ చేసి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రావు కబడ్డీ ఖమ్మం జిల్లాలో పాల్గొని ఆయన చేతుల మీదుగా రన్నర్ కప్పును అందుకున్నారు. చిన్న వయసులో కుటుంబ పరిస్థితుల ను అర్థం చేసుకొని చదువుతోపాటు ఆటలలో మేటి అనిపించుకుని, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతూ ,ప్రస్తుతం ప్రభుత్వ స్పోర్ట్స్ అకాడమీ హైదరాబాదులో శిక్షణ పొందుతూ ఎస్సై అవుతానని ఆమె పేర్కొనడం గమనార్హం. కార్యక్రమంలో సాయి దివ్య సమాజ సేవకులు, పేదల పెన్నిధి డాక్టర్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఏం ఏ హకీమ్ శనివారం ఉదయం కొడిచర్ల పాఠశాలలో ఘనంగా సన్మానించి కప్పును అందజేశారు, పిటి సంజును అభినందించారు. లింగ బేధం లేకుండా ఆడపిల్ల అని భయపడకుండా చదివించిన తల్లిదండ్రులను ఆయన మెచ్చుకున్నారు. అనంతరం కొడిచెర్ల పాఠశాల, జలపల్లి పెద్దలు , కొడిచర్ల గ్రామ పెద్దల, గ్రామపంచాయతీ తరపున, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొడిచెర్ల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్ రెడ్డి, సంగమేశ్వర్,పోషవ్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, జిల్లపల్లి మాజీ సర్పంచ్ అమీనాభిషేర్, మాసిక్ ఆప్షన్ ఇస్మాయిల్, షేక్ ముక్తార్ దేవి సింగ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జలపల్లి రాములు, సెక్రెటరీ రాజేశ్వరి, మాజీ సర్పంచ్, దోమలెడ్గి ఆంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ,గ్రామ పెద్దలు, యువ నాయకులు శ్రీను ,గణేష్ భీమ్రావు మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎదురుదురుగా వస్తున్నా రెండు వాహనాలా ఢీ.. ఒకరు మృతి



**వాస్తవ నేస్తం,కోటగిరి :** పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామ కలవర్ట్ వద్ద ఎదురుదురుగా వస్తున్నా రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూర్ గ్రామము వద్ద ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొనడంతో బిచ్కుంద మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మార్చుండా సాయిలు అనే వ్యక్తి అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడు. బరంగేడ్గి గ్రామానికి చెందిన చాకలి సాయిలు అనే వ్యక్తి కీ తీవ్రంగా గాయాలు కావడంతో అంబులెన్స్ లో ఆస్పత్రికి తరలించారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు



**వాస్తవ నేస్తం,పోతంగల్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో స్టానికి యంఆర్ఓ మల్లయ్య, ఎంఈ ఓ శంకర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందిచలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వేడి ఆహార పదార్థాలు అందించాలన్నారు. అనంతరం విద్యార్థులకి పండ్లను పంపిణి చేశారు. అయన వెంట ఉపాధ్యాయులలు, విద్యార్థులు ఉన్నారు.

# మాలల సింహ గర్జన సభకు భారీగా తరలింపు

**మండల నుండి పెద్ద సంఖ్యలో సభకు బయలుదేర నున్న మాలలు**

**మాల మహానాడు అధ్యక్షుడు మర్సకట్ల సంజీవరావు**



**వాస్తవ నేస్తం,బోనకల్:** హైదరాబాద్ జింఖానా (పెరేడ్ గ్రౌండ్) డిసెంబర్ 1న జరగనున్న మాలల సింహగర్జనకు బోనకల్ మండలం నుండి 8 బస్సుల్లో మాలలు తరలి వెళ్తున్నట్టు మాల మహానాడు బోనకల్ మండల అధ్యక్షుడు మర్సకట్ల సంజీవరావు అన్నారు. బోనకల్ హాలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింహ గర్జన సభకు తరలి వెళ్ళినందుకు ఇప్పటికే ఆర్టీసీ బస్సులను బుక్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వందల సంఖ్యలో మాలలు కార్లలో రైలులో తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారని తెలిపారు. మాలల సింహ గర్జన విజయవంతం కోసం గత పది రోజులుగా మండలంలో విస్తృతంగా పర్యటించి మాలల్లో చైతన్యం తీసుకువచ్చి సింహ గర్జన సభకు తరలి ఏ విధంగా కృషిచేసిన మాల మేధావులకు, వివిధ రాజకీయ పార్టీలో ఉన్న మాల నాయకులకు, మాల ఉద్యోగులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాలలు ఏ కులానికి వ్యతిరేకం కాదని, మాలల హక్కుల సాధించేందుకు, మాలల సింహగర్జన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో మాలల జనాభా అధికంగా ఉన్నా కొన్ని వర్గాలు వారు తక్కువగా ఉన్నట్లు చూపించడాన్ని వారు తప్పు పట్టారు. డిసెంబరు 1 సింహగర్జన వచ్చే ప్రతి వాహనానికి బ్యానర్లు , ఆహారము, మంచినీళ్లు ,ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం జనరల్ సెక్రెటరీ కటికల శ్యామ్, సహాయ కార్యదర్శి కొట్టే సునీల్ కుమార్ , కోశాధికారి గత్తం పున్నారావు గౌరవ సలహాదారుడు డిప్యూటీ ఇంజనీర్ వేమ స్వామి దాస్ , మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, గవర్నమెంట్ లెక్చరర్ , ప్రకాష్ పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలి

**– మండల అధ్యక్షుడు మీర్జాపూర్ సాయన్న**



**వాస్తవ నేస్తం,కొటగిరి :** మండల కేంద్రంలోని మాల మహానాడు మండల నాయకులు హైదరాబాదులో జరిగే మాలల సింహ గర్జన సభకు ఆయా గ్రామాల నుండి మాలలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు మిర్జాపూర్ సాయన్న పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల కులస్తులను మోసం చేస్తున్న ప్రభుత్వాలకు మన సత్తా ఏంటో చూయించాలన్నారు. నేడు జరగబోయే సింహ గర్జన సభకు ఉమ్మడి మండలాల నుండి 1000 మంది మాల నాయకులతో తరలి వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు ఉపాధ్యక్షులు పుప్పల సైదయ్య అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు జీవన్ మోరే జంగం సాయిలు పాల గంగారం ఆయా గ్రామాల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అంధకారంలో గురుకుల విద్యాలయాలు

**అభివృద్ధి చేస్తే బోథ్ ఎమ్మెల్యే చర్చాకు రావాలి**

**– కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**




**వాస్తవ రూపం,ఇచ్చోడ(బోథ్):** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే గురుకుల విద్యాలయాలు అంధకారంలో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాసుల చంటి అన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ప్రచారం కోసం మౌలిక వసతులు కల్పించకుండా అద్దె భవనాల్లో గురుకులాలు ప్రారంభించి చాలీచాలని వసతులతో, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది లేకుండా గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర పన్ని నేడు మోసలి కన్నీరు కార్చడం విడ్డూరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పది నెలల్లోనే గురుకులాల విద్యార్థులకు 75% మేస్ చార్జీలు పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే అన్నారు. అన్ని సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను ప్రతి నియోజకవర్గానికి ఒకటి ప్రారంభిస్తూ 25 వేల మంది విద్యార్థులకు విద్యా అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎక్కడో జరిగిన సంఘటనను బూచి చూయించి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకు హితవు పలికారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక శాసనసభ్యులు నేరడిగొండ జడ్పిటిసి గా ఉన్న సమయంలో నేరేడుగొండ కేజీబీవీ లో జరిగిన సంఘటన ఏం సమాధానం చెప్తారో..? అని ప్రశ్నించారు. గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకులాలలో చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలల్లో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు.

## రైల్వే సబ్ స్టేషన్'లో కాలువ నీరు

**బిక్కు బిక్కు మంటూ భయాందోళనలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు**





**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల కేంద్రంలో కూత వేటు దూరంలో ఉన్న రైల్వే సబ్ స్టేషన్ లోకి నాగార్జునసాగర్, నారాయణపురం మైనర్ కాలువ నీరు ప్రమాద భరితంగా ప్రవహిస్తుంది ఈ సబ్ స్టేషన్ లో హై టెన్షన్ విద్యుత్ సరఫరా అవుతుంది కానీ ఎవరు పట్టించుకోవడం లేదని స్థానిక ఉద్యోగులు ఎన్ఎస్పి సిబ్బందికి ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా గాని సమస్యను పరిష్కరించడం లేదు అంతటి ప్రమాద భరిత కరెంటులో ఎప్పుడు ఏమి ప్రమాదం జరుగుతుందో అని దానిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మాత్రం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటు విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఏ పరిస్థితి సంభవిస్తుందో అని భయాందోళనలో ఉన్నారు స్థానిక ఎన్ఎస్పి అధికారులు సబ్ స్టేషన్ లోకి నీళ్లు రాకుండా తక్షణమే నిలుపుదల చేసే విధంగా సమస్యను పరిష్కరించాలని రైల్వే సిబ్బంది స్థానిక సబ్ స్టేషన్ సిబ్బంది కోరుతున్నారు.

## పేద ప్రజలకు మరింత సేవ చేయాలని సంకల్పంతోనే న్యాయవాది వృత్తిలోకి అడ్వకేట్ ఆరెల్లి మల్లేష్ మాదిగ



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** పేద ప్రజలకు మరింత సేవ చేయాలని సంకల్పంతోనే న్యాయవాద వృత్తిలోకి వచ్చినట్లు అడ్వకేట్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. జిల్లా కోర్టులో 3 సంవత్సరాలు ప్రాక్టీస్ పూర్తి చేసుకుని శనివారం స్థానిక బోథ్ కోర్టులోబార్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ రావు దేశ్ పాండే, సహ న్యాయవాదుల సమక్షంలో మెంబర్షిప్ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం న్యాయవ్యవస్థ దేశంలోని పౌరులందరికీ సమానంగా చట్టంలో పొందుపరిచిన స్వేచ్ఛ సమన్యాయం ప్రాథమిక హక్కులను కాపాడే విధంగా ప్రజాస్వామ్య యుతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఆ దిశగా ప్రతి పౌరుడు బాధ్యతయుతంగా చట్టాల పైన అవగాహన కలిగే విధంగా చైతన్యం పరిజ్ఞానం రావాలని కోరుతూ.. ఎమ్మార్పీఎస్ లో పనిచేస్తూ పేద అణగారిన వర్గాల ప్రజల పక్షాన మరింత సేవ చేయాలనే సంకల్పంతో ఈ వృత్తిలోకి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్'లో ఘనంగా జగదీష్ చంద్రబోస్ జయంతి



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండల కేంద్రము లోని సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలలో భారత శాస్త్రవేత్త జగదీష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. జగదీశ్ చంద్రబోస్ ఫోటో కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అదిలాబాద్ విభాగ శిక్షణ ప్రముక్ కలిమహంతి వేణుమాధవ్ హాజరై ప్రసంగించారు. భారత శాస్త్రవేత్త లను స్మరించు కోవడం, వారి అడుగు జాడల్లో ముందుకు వెళ్ళడం మన భాధ్యత గా భావించాలి అని అన్నారు. జగదీష్ చంద్రబోస్ ఆవిష్కరణ ల గురించి, ఆయన చేసిన పరిశోధనల గురించి విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సామంపెళ్ళి సుదర్శన్,ప్రధానాచార్యులు మరాఠీ సంతోష్ కుమార్,ఆచార్యులు గాయత్రి,ఉషారాణి,భారతి పాల్గొన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com